ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ అన్ని నియోజకవర్గాల్లో విజ్ఞాన్ పత్రికకు విలేఖరులు కావలెను ఫోన్ నెం. 99517 75293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 80 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి బుధవారం 22 ఏప్రిల్ 2026 పేజీలు : 04 వెల : 02

## కేరళలో భారీ పేలుడు

కేరళలో తీవ్ర విషాదం..

బాణాసంచా తయారీ సమయంలో పేలుడు

8 మంది మృతి, పలువురికి గాయాలు



## చర్చలపై తొలగని ఉత్కంఠ

- ★ అమెరికా, ఇరాన్ రెండో దఫా చర్చలపై కొనసాగుతున్న సందిగ్ధత
- ★ నేడు ఇస్లామాబాద్‌లో మొదలు కావాల్సిన శాంతి చర్చలు
- ★ అమెరికా సిద్ధపడినా మొండికేస్తున్న ఇరాన్
- ★ ఒప్పందం కుదరకపోతే బాంబులేస్తామన్న ట్రంప్
- ★ మేమింకా వేచిచూస్తున్నాం : పాక్
- ★ అమెరికా వైఖరితోనే మేం రావట్లేదు : ఇరాన్
- ★ మరో నౌక స్వాధీనం: అమెరికా
- ★ దిగ్బంధనాన్ని ఛేదించిన జీ సమ్మర్




హోర్మూజ్ జలసంధి దిగ్బంధం, తమ కార్గో నౌకపై దాడి, స్వాధీనం ఘటనలతో ఆగ్రహావేశాలతో రగిలిపోతున్న ఇరాన్ పాకిస్తాన్‌కు శాంతి చర్చల బృందాన్ని పంపేదిలేదని తెగేసి చెప్పడంతో రెండో దఫా శాంతి చర్చలపై సందిగ్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అన్ని ఏర్పాట్లు చేశాక అతిథులు రాబోరన్న వార్త తెల్సి కంగుతున్న అతిథ్య పాకిస్తాన్ మరోమారు తమ దౌత్యమంత్రాంగాన్ని ముమ్మరంచేసింది. ఓ మెట్టు దిగిరావాలని అమెరికాకు సూచిస్తూనే మరోసారి చర్చలకొచ్చి సయోధ్యకు ప్రయత్నించాలని ఇరాన్‌కు హితబోధ చేస్తోంది.


## మా మాట వింటే ఇరాన్ గొప్ప దేశమవుతుంది


లేదంటే యుద్ధం తప్పదు..!

కాల్పుల విరమణ డెడ్‌లైన్ ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు..

ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశాం..!

ఫేక్ మీడియా హైలెట్ చేయలేదు..!






ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ పెట్టుబడికి రంగం సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో సుమారు రూ. 5,400 కోట్ల వ్యయంతో సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రముఖ పునరుత్పాదక ఇంధన సంస్థ రీన్యూ ఎనర్జీ గ్లోబల్ ముందుకొచ్చింది. ఈ మెగా ప్రాజెక్టుకు ఏప్రిల్ 23న ముఖ్యమంత్రి చంద్రబాబు, రీన్యూ సీఈఓ సుమంత్ సిన్హాతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 4,200 కోట్లతో 6 గిగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ఇంగోట్-వేఫర్ తయారీ ప్లాంట్‌ను, మరో రూ. 1,200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ పవర్ ప్లాంట్‌ను రీన్యూ నిర్మించనుంది. కేవలం 24 నెలల రికార్డు సమయంలోనే ఈ ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,100 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

- ఉద్యోగ సంఘ నేత వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సర్కారు... మండిపడ్డ జగన్
- ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం అణిచివేస్తోందని ఆరోపణ
- హామీలు నెరవేర్చలేక భయంతోనే చంద్రబాబు కక్ష సాధింపు చర్యలు అంటూ ఆగ్రహం
- అశోక్ బాబు విషయంలో ఓ నీతి, ఇతరులకు మరో నీతా అని ప్రశ్న

ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని సర్వీసు నుంచి తొలగించడంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడిగినందుకే ప్రభుత్వం కక్ష సాధించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు భయంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు.






## చర్చలు విఫలం..!

- సమ్మెకు జేఏసీ గ్రీన్ సిగ్నల్
- వేతనాలు, బకాయిలపై నిలిచిన డెడ్‌లాక్
- ప్రభుత్వ తదుపరి చర్యలపై ఉత్కంఠ
- ఐఏఎస్ అధికారుల కమిటీతో జేఏసీ నేతల చర్చలు
- నాలుగు వారాల సమయం కోరిన ప్రభుత్వ కమిటీ
- తమ డిమాండ్లు పాతవేనని స్పష్టం చేసిన జేఏసీ
- అర్ధరాత్రి నుంచి బస్సులు బంద్.. ప్రయాణికులకు కష్టాలు

## ఉగ్రవాదుల్ని "గారు" అని పిలిచిన చరిత్ర కాంగ్రెస్‌ది

ఖర్గే "ఉగ్రవాది" వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం..

ప్రధాని పదవిని కించపరిచారని ఫైర్..

ప్రధానికి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కాషాయ నేతల డిమాండ్..

ప్రధాని నరేంద్రమోడీని "ఉగ్రవాది" అంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. ఖర్గే క్షమాపణలు చెప్పాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉంటే బీజేపీ నేతలు అన్నామలై, సంబిత్ పాత్ర వంటి వారు కాంగ్రెస్ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.



## తెలంగాణ ఉద్యోగుల బదిలీలకు కొత్త మార్గదర్శకాలు

- పనిచేసిన కాలం, రిటైర్మెంట్ ఆధారంగా కీలక నిర్ణయాలు.!
- తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు కొత్త మార్గదర్శకాలు విడుదల
- మే 1నుంచి మే 31 వరకు బదిలీలకు అవకాశం
- 01-01-2026 నాటికి ఒకే స్థానంలో కనీసం 3 సంవత్సరాలు పూర్తి చేసిన వారు బదిలీకి అర్హులు
- భార్య/భర్త కారణాలతో బదిలీ కోరే వారికి 3 సంవత్సరాల షరతు నుంచి మినహాయింపు
- 31-12-2025 నాటికి ఒకే చోట 4 సంవత్సరాలు పూర్తి చేసినవారిని తప్పనిసరిగా బదిలీ
- 4 సంవత్సరాలకు పైగా కొనసాగించరాదని స్పష్టం




- 31-05-2027 లోపు రిటైర్మెంట్ ఉన్న ఉద్యోగులకు ప్రత్యేక రాయితీ..

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిబంధనలు పనిచేసిన కాలం, వ్యక్తిగత పరిస్థితులు, పరిపాలనా అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

# చర్చలు విఫలం..!

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు, ప్రభుత్వానికి మధ్య నెలకొన్న ప్రతిష్టంభన మరింత ముదిరింది. సచివాలయం వేదికగా ఐఏఎస్ అధికారుల కమిటీతో ఆర్టీసీ జేఏసీ నాయకులు జరిపిన చర్చలు ఎటువంటి ఫలితాన్ని ఇవ్వకుండానే ముగిశాయి. సుమారు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ చర్చల్లో ఒక ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, కార్మిక సంఘాలు తమ సమ్మె నిర్ణయానికే మొగ్గు చూపాయి. దీంతో ముందస్తుగా ప్రకటించినట్లుగానే ఈరోజు అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె ప్రారంభం కానుంది. కార్మికుల డిమాండ్లపై చర్చించేందుకు ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికారుల కమిటీతో జేఏసీ నేతలు మంగళవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. ప్రధానంగా వేతన సవరణ, పెండింగ్‌లో ఉన్న బకాయిల విడుదల, కార్మికుల సంక్షేమం వంటి పలు అంశాలను జేఏసీ ప్రతిపాదించింది. అయితే, ప్రభుత్వం వైపు నుంచి స్పష్టమైన హామీ లభించలేదని కార్మిక సంఘాలు ఆరోపించాయి. చర్చల అనంతరం బయటకు వచ్చిన జేఏసీ నాయకులు, ప్రభుత్వం తమ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అందుకే సమ్మెకు వెళ్లక తప్పడం లేదని స్పష్టం చేశారు. చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిపోల పరిధిలోని కార్మికులను అప్రమత్తం చేసింది. అర్ధరాత్రి ప్రారంభమయ్యే మొదటి షిఫ్ట్ నుంచి ఏ ఒక్క బస్సు కూడా బయటకు రాకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చింది. కార్మికులంతా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లు తీరే వరకు వెనక్కి తగ్గేది లేదని యూనియన్ నేతలు భీష్మించుకున్నారు. ఈ క్రమంలో బస్టాండ్‌లు , డిపోల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించే అవకాశం కనిపిస్తోంది. అర్ధరాత్రి నుంచి బస్సులు నిలిచిపోనుండటంతో సామాన్య ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉదయం పూట ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు , సుదూర ప్రాంతాలకు ప్రయాణించాల్సిన వారు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పండుగలు లేదా రద్దీ సమయాల్లో ఇలా సమ్మెకు వెళ్లడం రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది.

# ఊటుకూరు పెద్దపాళెం కాపులుగా ఎంపికైన మత్స్యకార పెద్దలకు ఘన సన్మానం

**- కాపులుగా ఎంపికైన మత్స్యకార పెద్దలకు అభినందనలు.**

**- మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, వారి ఆర్థికాభివృద్ధికి కాపులు అంకిత భావంతో కృషి చేయాలి.**

**- మత్స్యకారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తాను. : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

విడవలూరు మండల పరిధిలోని ఊటుకూరు పెద్దపాళెం మత్స్యకార గ్రామ పెద్దలు తమ నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మత్స్యకార సంఘం పెద్ద కాపుగా ఆడంగారి కనకయ్య, నడిం కాపుగా కొండూరు ఏడుకొండలు, చిన్న కాపుగా కొండూరు అమరేంద్ర, మరియు క్యాషియర్‌గా పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు మత్స్యకార ప్రముఖులను గ్రామ పెద్ద మనుషులుగా సంఘం సభ్యులు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మత్స్యకార నాయకులు నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కాపులు మరియు మత్స్యకార పెద్దలకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు



బెజవాడ వంశీకృష్ణారెడ్డి మత్స్యకార పెద్దలకు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నూతన కార్యవర్గం మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి వారి ఆర్థికాభివృద్ధికి అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. మత్స్యకారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని మత్స్యకార నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాపులతో పాటు పలువురు మత్స్యకార నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల బదిలీలకు కొత్త మార్గదర్శకాలు

మే 1నుంచి మే 31 వరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించనున్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం 01-01-2026 నాటికి ఓ నిర్దిష్ట స్థానంలో కనీసం మూడు సంవత్సరాలు పూర్తి చేసిన ఉద్యోగులు బదిలీలకు అర్హులు. అయితే జీవిత భాగస్వామి కారణాలతో బదిలీ కోరే ఉద్యోగులకు ఈ మూడు సంవత్సరాల షరతు వర్తించదు. వారికి ప్రత్యేక సడలింపు ఇవ్వబడింది. అదేవిధంగా 31-12-2025 నాటికి ఒకే స్థానంలో నాలుగు సంవత్సరాల సేవ పూర్తి చేసిన ఉద్యోగులను అక్కడ కొనసాగించరాదు. అంటే నాలుగు సంవత్సరాలకుపైగా ఒకే చోట పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. అయితే, రిటైర్మెంట్‌కు సమీపంలో ఉన్న ఉద్యోగులకు కొంత ఉపశమనం కల్పించారు. 31-05-2027 లోపు పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులు నాలుగు సంవత్సరాల సేవ పూర్తి చేసినప్పటికీ, వారు స్వయంగా బదిలీ కోరితే తప్ప వారిని బదిలీ చేయరాదు. ఇక పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉండేందుకు ఒకే కేడర్‌లో 40% కంటే ఎక్కువ మంది ఉద్యోగులను బదిలీ చేయకూడదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలతో బదిలీ ప్రక్రియను సమతుల్యంగా నిర్వహించాలనే ఉద్దేశం ప్రభుత్వం వెల్లడించింది. ఈ మార్గదర్శకాలతో ఉద్యోగుల బదిలీలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా జరిగే అవకాశం ఉండనుంది.

# వింజమూరులో విషాదం: టీడీపీ నేత ఖాదర్ బాషా సతీమణి వహీదా కన్నుమూత..!

**-బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**-వహీదా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఎమ్మెల్యే కాకర్ల..!**



**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ఏప్రిల్ 21** వింజమూరు మండలంలోని బీసీ కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ బాషా సతీమణి షేక్ వహీదా అనారోగ్య సమస్యలతో కన్నుమూసారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారి స్వగృహానికి వెళ్లి, వహీదా పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్థించారు. అనంతరం, బాధలో మునిగిపోయిన ఖాదర్ బాషా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే , వారికి ధైర్యం చెప్పి, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు. దేవుడు మీకు ఈ బాధను తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అలాగే, పార్టీకి ఎన్నో సంవత్సరాలు సేవలందించిన కార్యకర్తల కుటుంబం ఎప్పటికీ ఒంటరిగా ఉండదని, తమవంతు సహాయం ఎల్లప్పుడూ అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కష్టకాలంలో తాము అండగా ఉంటామని, అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం..!

**- జిల్లా ఏస్ ఈచేపిన లెక్కచేయని అధికారులు.**

**-రాత్రి పూట గుంటతో ప్రమాదం... నగరం నడి బొడ్డులో పరిస్థితి**

**నెల్లూరు సిటీ.. ఏప్రియల్. 21/(విజ్ఞాన్ ప్రతినిధి )...** విద్యుత్ శాఖ అధికారులు తీసిన గుంట స్థానిక ప్రజలను తీవ్ర ఇబ్బంది కీ గురిచ్చేస్తుంది... వివరాలు ఇలావున్నాయి నెల్లూరు నగరం లోని 44.వ డివిజన్ పరిధిలో యం వి ఆగ్రహం దత్తాత్రేయ స్వామి మందిరం లో ఒక విద్యుత్ ఇనుప స్తంభంక్రింద భాగం పూర్తిగా దెబ్బ తిని నందని స్థానికులు కోటమిట్ట కరెంటు ఆఫీస్ లోని



ఏ ఈ కీ తెలిపారు పెద్దగా స్పందించక పోవడం తో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ కీ తెలియజేసారు... ఆయన స్పందించి దెబ్బ తిన్న స్తంభం స్థానం లో కొత్త స్తంభం ఏర్పాటు చేయమని ఆదేశించారు... ఆయన చెప్పిన పది రోజులతర్వాత పక్కన గుంట తీశారు.. గుంట తీశారు మళ్ళీ పట్టించుకోక పోవడం తో ఈ వీధిలో తిరిగే వాహనదారులు మఠం కు వచ్చే భక్తులకు ఈగుంట వల్ల రాక పోకల కు ఇబ్బంది ఏర్పడుతుంది జిల్లాఎస్ ఈ ఒక్కసారి దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# చర్చలపై తొలగని ఉత్కంఠ

గత 24 గంటలుగా ఈ పరిస్థితిలో ఎలాంటి మార్పులేకపోగా కొత్తగా హిందూమహాసముద్రంలో ఇరాన్ నౌకను అమెరికా తమ అదీనంలోకి తెచ్చుకోవడంతో ఇరాన్ పాలకుల్లో కోపం మరింత ఎక్కువైంది. కనీసం గడువు తేదీని అయినా పొడిగించి.. మరోమారు సత్ఫల సయోధ్యకు యత్నించే అవకాశం తమకు ఇవ్వాలని ఇరుదేశాల నాయకత్వాలను పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మంగళవారం కోరారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ రాయబారం ఏ మేరకు సత్ఫలితాలనిస్తుందో మరి కొన్ని గంటల్లో తేలిపోనుంది. "ఇరాన్ మాతో సంప్రతింపులు జరపాలి. ఒప్పందం కుదిరితే ఇరాన్ మళ్లీ గొప్పదేశంగా అవతరించవచ్చు. అద్భుత దేశంగా ఎదగవచ్చు. మంచి ఒప్పందంతోనే అమెరికా ప్రతినిధి బృందం సంతోషంగా ఇస్లామాబాద్ నుంచి వెనుతిరుగుతుందని ఆశిస్తున్నా. రెండోదఫా చర్చలకు ఇరాన్ ముందుకు రాక తప్పదు. ఆ దేశానికి మరో మార్గమే లేదు. ఒకవేళ శాంతి ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై బాంబులేయడమే అత్యుత్తమ మార్గం. కాల్పుల విరమణ గడువును పొడిగించే ప్రసక్తే లేదు. గడువు పొడిగింపు అనేది నాకు ఏమాత్రం ఇష్టం ఉండదు"అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం సీఎన్‌బీసీ 'ష్?వకక్ బాక్స్'కార్యక్రమంలో స్పష్టంచేశారు. అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ గడువు బుధవారంతో ముగుస్తుండటంతో బుధవారం ఏం జరుగుతుందోననే ఉత్కంఠ మరింత ఎక్కువైంది

**మేమింకా వేచిచూస్తున్నాం :** ఇరాన్ స్పందన కోసం పాక్ వేచిచూస్తోంది. "ప్రతినిధి బృందం పంపుతుందోలేదో అనే సందేశం కోసం మేం ఆశగా ఎదురుచూస్తున్నాం. కాల్పుల విరమణ గడువు ముగిసేలోపే రెండోదశ చర్చలు మొదలుకావడం అత్యంత కీలకం"అని పాక్ సమాచార శాఖ మంత్రి అతౌల్లాహ్ తరార్ మంగళవారం సాయంత్రం మీడియాతో చెప్పారు.

**అమెరికా వైఖరితోనే మేం రావట్లేదు :** చర్చలపై ఇరాన్ మంగళవారం స్పందించింది. "అమెరికా అధ్యక్షుడి చంచల మనస్తత్వం, అసంబద్ధ ప్రకటనలు, సంబంధంలేని వ్యాఖ్యానాలు, బెదిరింపులు, అమెరికా ప్రతినిధి బృందం చేసిన అతి డిమాండ్లతో మేం విసిగిపోయాం. ఫలవంతమైన చర్చలు జరుగుతాయనే నమ్మకం ఉంటేనే రెండోదశ చర్చలకు వస్తాం"అని ఇరాన్ విదేశాంగ శాఖ పతినిధి ఇస్మాయిల్ బఘేల్ తెలిపారు.

**మరో నౌక స్వాదీనం: అమెరికా :** ఇండోనేసియా, శ్రీలంక మధ్యలో హిందూ మహాసముద్రజలాల్లో ఇరాన్‌కు చెందిన 'ఎం/టీ టిఫానీ'నౌకను అమెరికా స్వాధీనం చేసుకుంది. హెచ్చరికల తర్వాత తమ బలగాలు నౌకపైకి దిగాయని అమెరికా ప్రకటించింది. ఈ నౌకను అమెరికాకు తరలించాలా లేదంటే మిత్రదేశంలోకి తరలించాలా అనేది మరో నాలుగు రోజుల్లో తేలుస్తామని అమెరికా తెలిపింది.

**దిగ్భంధనాన్ని ఛేదించిన జీ సమ్మర్ :** ఇరాన్‌కు చెందిన ముడిచమురు రవాణా నౌక 'జీ సమ్మర్'విజయవంతంగా అమెరికా దిగ్బంధనాన్ని చేధించుకుని అరేబియా సముద్రం దిశగా పయనిస్తోందని వార్తలొచ్చాయి. ఏ ఒక్క నౌక కూడా తమ దిగ్బంధనం నుంచి తప్పించుకోబోదని గొప్పలుపోయిన అమెరికాకు ఈ వార్త తలనొప్పిగా మారింది. హార్మూజ్‌ను దాటేసి, ఏప్రిల్ 19వ తేదీన గల్ఫ్ ఆఫ్ ఒమన్‌నూ దాటేసిందని నౌకల ట్రాకింగ్ డేటా పేర్కొంది.

# వెంకట్రామిరెడ్డి డిస్మిస్‌పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్సీ, ఐఆర్ వంటివి అమలు చేయాలని కోరడమే వెంకట్రామిరెడ్డి చేసిన నేరమా అని జగన్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రశ్నించే గొంతుకలను 'రెడ్ బుక్' రాజ్యాంగంతో అణిచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో సీఎం స్థాయిలో అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారని ఓ సీఐ బాధపడితే, ఆయన్ను కూడా ఉద్యోగం నుంచి తొలగించడం చంద్రబాబు నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. గతంలో ఏపీ ఎన్జీవోస్ అధ్యక్షుడిగా ఉన్న అశోక్ బాబు, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూనే కర్ణాటకలో బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని జగన్ నిలదీశారు. తమ వారికి ఒక న్యాయం, ఇతరులకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్, 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీలను రెండేళ్లు గడిచినా నెరవేర్చలేదని జగన్ విమర్శించారు. వాలంటీర్ల వ్యవస్థను రద్దు చేసి వారిని రోడ్డున పడేశారని, సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి పెంచి వారి మరణాలకు కారణమయ్యారని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వం తప్పులు చేస్తోంది కాబట్టే, ప్రశ్నించే వారికి భయపడుతోందని జగన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# కేరళలో భారీ పేలుడు

వరసగా బాణాసంచా ఫ్యాక్టరీల్లో పేలుళ్లు ఆందోళన కలిగిస్తున్నాయి. కేరళలోని త్రిసూర్‌లో మంగళవారం నాడు మరో బాణాసంచా తయారీలో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 8 మంది మరణించారు. పలువరు గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ పేలుడుకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్న్?న్నారు. "త్రిసూర్ పూరం" ఉత్సవాల కోసం బాణాసంచా తయారు చేస్తున్న ఒక షెడ్డులో ఈ పేలుడు సంభవించింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో పేలుళ్లు జరిగాయి. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 40 మంది ఉన్నట్లు భావిస్తున్నారు. వీరిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన వెంటనే అధికారులు సంఘటనా స్థలానికి చేరి, సహాయక చర్యల్ని ప్రారంభించారు. మరణించిన వారికి సీఎం పినరయి విజయన్ సానుభూతి తెలియజేశారు. మెరుగైన వైద్య సహాయాలు అందించాలని అధికారుల్ని ఆదేశించారు. త్రిసూర్ మెడికల్ కాలేజీలో అత్యవసర చికిత్సా ఏర్పాట్లు చేశారు. ఈ ఘటనకు ముందు తమిళనాడులోని విరూద్‌నగర్ జిల్లాలో బాణాసంచా తయారీలో జరిగిన పేలుడులో పది మందికి పైగా మరణించారు,

# మా మాట వింటే ఇరాన్ గొప్ప దేశమవుతుంది

ట్రంప్ ధ్వజం

**కాల్పుల విరమణ పొడిగించడం ఇష్టంలేదన్న ట్రంప్**

**ఇరాన్‌కు చర్చలు తప్ప మరో మార్గం లేదని వ్యాఖ్య**

**విరామ సమయంలో అదనపు ఆయుధాలను సమకూర్చుకుంటామని వెల్లడి**

**ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు**

అమెరికా, ఇరాన్ మధ్య ఉన్న సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారాయి. బుధవారంతో కాల్పుల విరమణ ఒప్పందం ముగుస్తున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు ఇరాన్‌పై ప్రశంసలు కురిపిస్తూనే, మరోవైపు హెచ్చరికలు జారీ చేశారు. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా బలమైన స్థితిలో ఉందని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని, కాల్పుల విరమణ పొడిగించాలని అనుకోవడం లేదని స్పష్టం చేశారు. చర్చలు విఫలమైతే సైనిక చర్యకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. మరోవైపు, ఇరాన్ ఒప్పందం కుదుర్చుకుంటే, చాలా బలమైన దేశంగా మంచి స్థితికి చేరుకుంటుందని, ఒక అద్భుతమైన దేశంగా మారగలదని, ఇరాన్ ప్రజలు అద్భుతమైన ప్రజలు ఉన్నారని, వారు హేతుబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. అమెరికా చేపట్టిన హార్ముజ్ దిగ్బంధం ఒక మంచి విజయమని ప్రశంసించారు. తాము ఈ యుద్ధంలో భారీ తేడాతో గెలుస్తున్నామని, అమెరికా సైన్యం అద్భుతంగా పనిచేసిందని కొనియాడారు. మరోవైపు, పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నేతృత్వంలోని బృందం వెళ్తోంది. ఇదిలా ఉంటే, తాము ఈ చర్చలకు రావడం లేదని ఇరాన్ చెబుతోంది. అమెరికా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ఇరాన్ ఆరోపిస్తోంది. మరోవైపు అమెరికా కూడా ఇదే ఆరోపణలు చేస్తోంది.

# ఉగ్రవాదుల్ని "గారు" అని పిలిచిన చరిత్ర కాంగ్రెస్‌ది

అన్నామలై మాట్లాడుతూ.. ఖర్గే ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఆయన ప్రధాని పదవి గౌరవాన్ని దిగజార్చారని, ఖర్గే బహిరంగ క్షమాపణలు చెప్పి, ప్రజల్ని క్షమాభిక్ష కోరాలని డిమాండ్ చేశారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధానిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ నిరాశ, నిస్పృహ, మానసిక దివాళాను సూచిస్తున్నాయని అన్నారు. ఖర్గే వ్యాఖ్యలు 145 కోట్ల మంది ప్రజల్ని అవమానించడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. ఇది కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగా పన్నిన కుట్ర అని, రాహుల్ గాంధీ ప్రతీరోజూ తన ప్రసంగాలలో ప్రధానిపై అవమానకరమైన భాష ఉపయోగిస్తున్నారని, రాహుల్ ఆదేశాల మేరకు ఖర్గే ప్రధానిని ఉగ్రవాదిగా పిలిచారని ఆరోపించారు. ఒసామా బిన్ లాడెన్ వంటిని వారిని "ఒసామా జీ" అని పిలిచిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని అన్నారు.

# అనకాపల్లిలో రూ.5,400 కోట్ల రీన్యూ సోలార్ ప్లాంట్

సోలార్ పీవీ మాడ్యూల్స్, సెల్స్ తయారీకి అత్యంత కీలకమైన ఇంగోట్స్, వేఫర్లను దేశీయంగా ఉత్పత్తి చేయడం ద్వారా సోలార్ సరఫరా రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ ప్లాంట్ దోహదపడనుంది. 2015 నుంచి రాష్ట్రంలో కార్యకలాపాలు సాగిస్తున్న రీన్యూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో రూ. 22,000 కోట్లతో దేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ కాంప్లెక్స్‌ను నిర్మిస్తోంది. తాజా ప్రాజెక్టుతో కలిపి రాష్ట్రంలో మొత్తం రూ. 82,000 కోట్ల పెట్టుబడుల దిశగా రీన్యూ అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి పారిశ్రామిక ముఖచిత్రం మారనుందని నిపుణులు భావిస్తున్నారు.

## 98వ పాఠశాల వార్షికోత్సవం : డాక్టర్ చీదరాల చెన్నయ్య




బుచ్చిరెడ్డిపాళెం మండలం మంగళవారం ఆదర్శ ప్రాథమిక పాఠశాల పెనుబల్లి మెయిన్ నందు ప్రధానోపాధ్యాయురాలు నాగమణి అధ్యక్షతన 98వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు, విచిత్ర వేషధారణలు ఆహుతులను అలరించాయి. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనత్మాకతను వెలికితీసి, వారిలో దాగివున్న ప్రతిభను మరింత మెరుగుపరిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పాడుతాయని,అలాగే విద్యార్థులు, విద్యతో పాటు నైతిక, సామాజిక అంశాల పట్ల బాధ్యత కలిగి సమాజాపూరోభివృద్ధి, దేశ సమైక్యత కు పాటుపడాలని కోరారు. అనంతరం డాక్టర్ చీదరాల చెన్నయ్య తన స్వంత నిధులతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం వర్కర్స్ శేషమ్మ, రావమ్మ, లీలమ్మ, స్వీపర్ మీరమ్మ లను వారి సేవలను ప్రసంశిస్తూ దుశాలువ పూలమాలలతో సత్కరించి, చీరలను బహూకరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరావు, భవాని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.సి. హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



వి.ఆర్.మునిసిపల్ కార్పోరేషన్ హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఎంతో ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మరపురాని అనుభూతిని అందించింది. చిన్నారులు గ్రాడ్యుయేషన్ క్యాప్‌లు, గౌన్‌లు ధరించి ఎంతో అందంగా కనిపిస్తూ, గర్వంగా తమ సర్టిఫికేట్లు అందుకున్నారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో తమ ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులుగా డా.ఎం.బి.రామమోహన్, డా.ఎ.యామిని, డా.కె.ఆర్. హర్షవర్ధన్ పాల్గొన్నారు. అలాగే నారాయణ, శరణి మరియు నారా లోకేష్ సేవలు, విద్యారంగంలో కృషి గురించి ప్రత్యేక ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. మంత్రి నారాయణ, శరణి ఈపాఠశాల అభివృద్ధి కోసం చేసిన కృషిని పిల్లలు తమ చక్కని ప్రసంగాల ద్వారా ఎంతో హృదయపూర్వకంగా తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభివృద్ధి, విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. హెచ్.ఎం వెంకటరావు, ఇన్‌చార్జ్ హెచ్.ఎం లక్ష్మీనారాయణ, పీడీ గురుప్రసాద్, వైస్ ప్రిన్సిపల్స్ చంద్రకళ, హరిత, జయలక్ష్మి, ఏ.ఓ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈవేడుకలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. ఈగ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆనందకర వాతావరణంలో ముగిసి, అందరికీ చిరస్మరణీయ జ్ఞాపకాలను మిగిల్చాయి.

# ఘనంగా కామ్రేడ్ వలేటి రాఘవులు 5వ వర్ధంతి సభ

**కందుకూరు (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 21** కందుకూరు నియోజకవర్గంలో కందుకూరు ప్రాంతంలో కమ్యూనిస్టు రాఘవులుగా పేరు గడిచి తుది శ్వాస వరకు ఎర్రజెండా ఆశయ సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిన దివంగత ఉద్యమ నేత కామ్రేడ్ వలేటి రాఘవులు 5వ వర్ధంతి సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని ఓవిరోడ్లో గల చౌడరెడ్డి రాఘవులు స్థూపాలు వద్ద సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే వీరారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి ఇరువురితోపాటు సిపిఐ శ్రేణులు కార్మికులు కర్షకులు కూలీలు రాఘవులు కుటుంబ సభ్యులు హాజరై రాఘవులకు ఘన నివాళు లర్పించి ఆయన ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా రావుల వెంకయ్య మాట్లాడుతూ కందుకూరు ప్రాంతంలో తన సహచరుడిగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ బలపడటంలో రాఘవులు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కందుకూరు ప్రాంతంలో ఏ ప్రజా ఉద్యమం జరిగిన రాఘవులు లేకుండా జరగలేదని అన్నారు. కందుకూరు ప్రాంతంలో పేదలకు ఇచ్చిన నివేశ స్థలాలు కేసరిగుంట కాలనీ, ఉప్పు చెరువు ప్రాంతంలో పేదలకు నివేశ స్థలాలు అందించిన కమ్యూనిస్టు యోధుడు రాఘవులని కొనియాడారు. అలాంటి ఉద్యమ నేత స్ఫూర్తి నేటితరం కమ్యూనిస్టుల్లో ఉండాలని ఆయన గుర్తుకు తెచ్చారు. కే వీరారెడ్డి మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీ ఏర్పడిన తదుపరి



ఏర్పడకు ముందు పంచాయతీగా ఉన్న సమయంలో కౌన్సిలర్ గా సిపిఐ అభ్యర్థులు నిలబెట్టటమే కాకుండా గెలిపించి మున్సిపాలిటీ పంచాయతీలో ప్రాతినిధ్యం కల్పించడంలో రాఘవులు పాత్ర మరువలేనిదని అన్నారు. కందుకూరు ప్రాంతంలో బ్లాక్ మార్కెట్ దారులకు దడ పుట్టించిన చరిత్ర ఆయనదేనని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నేడు అందరికీ ఉద్యమ స్ఫూర్తిని ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి బి సురేష్ బాబు, టిడిపి నాయకులు మహర్షి శీను, రాఘవులు కుమారుడు స్టాలిన్ మాట్లాడారు, ఈ కార్యక్రమంలో రాఘవులకు నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు రాఘవులు భార్య కోటేశ్వరమ్మ, కుమార్తె ప్రమీల, అల్లుడు మల్లికార్జునరావు, ఆనందమోహన్, ఆదినారాయణ, ఉప్పుటూరి మాధవరావు, దుర్గాప్రసాద్, నత్త రామారావు, నరసయ్య ,శ్రీరామ్మూర్తి మాధురి, బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, రవణమ్మ, పెయింటర్స్ యూనియన్ నాయకులు రవి, శ్రీను, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## దినేష్ విగ్రహానికి నివాళు లర్పించిన ఇంటూరు రాజేష్



**కందుకూరు( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 21** కందుకూరు నియోజకవర్గం లో నిన్న వలేటివారిపాలెం మండలం సింగమనేనిపల్లి గ్రామంలో మన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త స్వర్గీయ బాశం దినేష్ జయంతి సందర్భంగా.. వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దినేష్ విగ్రహాన్నికి ఈ రోజు పూలదండ వేసి నివాళు లర్పించి దినేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటూరి రాజేష్

## ప్రతి షాపు ముందు సీసీ కెమెరాలు, పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలి.



**పామూరు( విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 21** పామూరు పట్టణంలోని ప్రతిషాపు ముందు సీసీ కెమెరాలు పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని షాపు యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతిషాపు ముందు వాహనాలు అడ్డదిడ్డంగా ఆపకుండా సరైన పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ముఖ్యంగా బంగారు వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని,సరుకు రవాణా కోసం సమయపాలన పాటిస్తూ ట్రాఫిక్ అడ్డంకులు కలగకుండా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

# పీ4 స్ఫూర్తితో మే1 వ తేదీన ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం

**- సద్వినియోగం చేసుకోవాలని తెల్పిన డాక్టర్ పి శ్రీధర్**

**కావలి (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 21** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 స్ఫూర్తితో కావలి పట్టణానికి చెందిన మార్గదర్శకులు డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్,పి రాజ లు వారి తల్లి కీ శే పామూరు ఉమ జ్ఞాపకార్థంగా మే 1 వ తేదీ నుంచి మే 31 వ తేదీ వరకు సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించనున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ నిర్వహణకు అవసరమైన నగదును ఈరోజు తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో కీ శే పామూరు ఉమ భర్త పామూరు విశ్వనాథం చేతుల మీదుగా సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, సంస్థ అధ్యక్షుడు సురేంద్రలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 పథకం పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు.వారు కూడా పి 4 స్ఫూర్తితోనే వారి అమ్మ పి ఉమ జ్ఞాపకార్థంగా స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ ఇవ్వడానికి ముందుకు వచ్చామని తెలిపారు. కావలి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పేర్లు ముందుగానే సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర దగ్గర నమోదు చేసుకోవాలని



సూచించారు. స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులకు వస్తున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు కూడా ఉచితంగా అందజేస్తామని తెలిపారు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ముంగా పేర్లు నమోదుకై 9966568368 నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.తమ యొక్క సంస్థ ద్వారా విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడం కోసం ముందుకు వచ్చిన డాక్టర్ పి శ్రీధర్ డాక్టర్ పి శివప్రసాద్, పి రాజ లకు మరియు వారి తండ్రి పి.విశ్వనాథంకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.వారి తల్లి కీ శే పి ఉమ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు

## ఇంటింటి జనగణన సర్వేను విజయవంతం చేయండి

**-మండల అభివృద్ధి అధికారి ఎస్. శ్రీధర్ బాబు**




**జలదంకి (విజ్ఞాన్ రిపోర్టర్) ఏప్రిల్ 21** జలదంకి మండలంలో స్వీయ నమోదు (సెల్ఫ్ ఎన్యుమరేషన్) జనాభా గణన శిక్షణలో కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జలదంకి మండల అభివృద్ధి అధికారి ఎస్ శ్రీధర్ బాబు సూచించారు.. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏపీఎం నాగమణి, ఏపీఓ శ్రీనివాసులు తో కలిసి ఎంపీడీవో శ్రీధర్ బాబు సమావేశం నిర్వహించారు. స్వీయ నమోదు కార్యక్రమం ద్వారా ఇంటింటి జనాభా సేకరణకు అవసరమైన పరిజ్ఞానంపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవచ్చని సూచించారు. జనాభా గణన ప్రశ్నావళి వివరాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకొని మే నెల 1వ తేదీ నుంచి జరగనున్న ఇంటింటి జనాభా సేకరణ, ఇండ్ల జాబితా సర్వేను పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. జనాభా గణన స్వీయ నమోదుకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన సే . సెంసస్ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ లింకు ద్వారా ఆన్లైన్లో ప్రశ్నావళిని పూర్తి చేసి వివరాలను నమోదు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. శిక్షణలో పూర్తిస్థాయి జనాభా గణన అంశంపై అవగాహన పెంచుకొని సర్వేలో ఉన్నత ప్రతిభ కనబరచాలని ప్రజల నుంచి సంపూర్ణ సహకారంతో వారి పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు

# గూడూరు రహదారుల సమస్యలపై జనసేన వినతి

**- సానుకూలంగా స్పందించిన =డదీ శాఖ అధికారులు గూడూరు అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు పనులు రెండు వారాల్లో పూర్తి చేస్తామని హామీ.**

**-జనసేన పార్టీ పిఓసి గూడూరు నియోజకవర్గం కె.మోహన్ .**



జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు గారి సూచనలతో గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ పిఓసి కె.మోహన్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గంలోని పలు కీలక రహదారులు మరియు పెండింగ్‌లో ఉన్న వంతెన పనుల పరిష్కారం కోసం మంగళవారం జనసేన పార్టీ నాయకులు =డదీ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ విజ్ఞప్తిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.జనసేన పార్టీ విన్నపంపై =డదీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (జుజు) అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో సంప్రదించగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గూడూరు =డదీ కార్యాలయశీలో జీజు గారు అందుబాటులో ఉండగా అధికారులతో చర్చించిన నేపథ్యంలో స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గూడూరు అండర్ బ్రిడ్జి రోడ్డుకు సంబంధించిన ప్యాచ్ వర్క్ పనులు 15 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గూడూరు ఆదిశంకర కాలేజ్ ఫ్లైఓవర్ అప్రోచ్ రోడ్డు పనులు మరియు గూడూరు విందూరు రహదారి పనులు కూడా త్వరలో ప్రారంభిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు కీలకమైన ఈ రోడ్ల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నవీన్, అనిల్, కిరణ్, కమల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం.... భారతీయుల బాధ్యత

**-డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 జయంతి మహోతవాలు.**



**నెల్లూరు ఏప్రియల్ 21.** ావ్రా కులాల సశీక్షేమ సంగం, రిపబ్లికన్ యూనియన్ అఫ్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ నెల్లూరు డివిజన్ సౌజన్యశీతో డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 135 వ జయంతి వేడుకలను నెల్లూరు ా×జ డివిజన్ లోకార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం నాగిశెట్టి. ధర్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యాక్రమం లోముందుగా భారత రాజ్యాంగం – భారతీ యుల బాధ్యత అనే అంశం పై సదస్సు నిర్వహించారు. పలువురు ఈ అంశం పై వ్యక్తులు ప్రశాంగిశీచారు. భోదించు తదుపరి సేవా కార్య క్రామాలు నిర్వహించిన వారికీ జై భీమ్ సేవా అవార్డుతో సత్కరించారు. నెల్లూరు జిల్లా లోని పలు సేవా తత్పురులును సత్కరించారు. అందు లో భాగం గా నెల్లూరు జిల్లా గూడూరు మండలం. రెండో పట్నం గాంధీనగర్ కి చెందిన ఏపీ ప్రజాకుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు యలె. వి సుబ్బయ్య ను సాలువ, ఫీల్డ్, జై భీమ్ సేవ అవార్డు తో సత్కరించారు. ఈ కార్యక్రమశీ లో నెల్లూరు ఎల్ఐసి జోనల్ ఆఫీసర్లు డివిజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# బిల్లు ను వ్యతిరేఖించడం ఇండీ కూటమి దుర్మార్గం

**కావలి విజ్ఞాన్ దినపత్రిక** భారత మహిళల ఆత్మ గౌరవం దెబ్బతినేలా దుర్మార్గం గా వ్యవహారించిన ఇండి కూటమి నేతలను దేశం లోని మహిళలు వ్యతిఖించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత ఆకాడమీ అధ్యక్షులు ఆర్.డి. విల్సన్ తీవ్రంగా దుయ్య బట్టారు. మంగళవారం విల్సన్ కావలి లోని ఆయన నివాసం లో మాట్లాడారు. పాత్రికేయ సమావేశం లో మాట్లాడుతూ 850 సీట్లు పెంచాలని కేంద్రం భావిస్తే ఇండీ కూటమి భారత్ మహిళలకు వెన్నుపోటు పొడించింది అన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్, కమల కుమారి, బీజేపి రాష్ట్ర నాయకుడు బ్రహ్మానందం.. కావలి పట్టణ అధ్యక్షులు మందాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.బిల్లు ను వ్యతిరేఖించడం ఇండీ కూటమి దుర్మార్గం భారత మహిళల ఆత్మ గౌరవం దెబ్బతినేలా దుర్మార్గం గా వ్యవహారించిన ఇండి కూటమి నేతలను దేశం లోని మహిళలు వ్యతిఖించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగు మరియు సంస్కృత ఆకాడమీ అధ్యక్షులు ఆర్.డి. విల్సన్ తీవ్రంగా దుయ్య బట్టారు. మంగళవారం విల్సన్ కావలి లోని ఆయన నివాసం లో మాట్లాడారు. పాత్రికేయ సమావేశం లో మాట్లాడుతూ 850



సీట్లు పెంచాలని కేంద్రం భావిస్తే ఇండీ కూటమి భారత్ మహిళలకు వెన్నుపోటు పొడించింది అన్నారు.రాష్ట్రాలకు 815 స్థానాలు.. కేంద్ర పాలిత ప్రాశీతాలకు 35 స్థానాలు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వం ప్రణాళికా సిద్ధం చేసింది అన్నారు. మహిళా రిజర్వేషన్ వేగవంతం చేయడానికి ఆర్టికల్ 334 ఏ ద్వారా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిన దశలో ఇండి కూటమి రాహుల్ గాంధీ నేత్రత్వం లో మహిళలకు వెన్నుపోటు పొడించింది అన్నారు. 2026 తర్వాత జరిగే జన గణన తర్వాత సీట్ల పంపిణీ మహిళలకు జరగక పోతే 100 పైగా సీట్లు మహిళలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన ఏ రాష్ట్ర నష్టపోకుండా చూడడం బిజెపి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ విషయం అమిత్ షా ప్రకటించారు అన్నారు.డి లిమిటెషన్ ద్వారా తమిళనాడు రాష్ట్రానికి 39 నుండి 59 సీట్లు కర్ణాటక 28 నుండి 42 ఆంధ్రప్రదేశ్ 25 నుండి 38..కేరళ 20 నుండి 30 సీట్లు పెరుగుతున్నాయి అని దక్షిణాది రాష్ట్రాలకు నష్టం అన్న ప్రచారాన్ని విల్సన్ తిప్పి కొడుతూ నాడు నెహ్రు మహిళకు అన్యాయం హిందూ కోడ్ బిల్లు విషయం లో చేస్తే ఇప్పుడు ఆయన మనవడు మరోసారి భారత మహిళను మోసం చేసాడు అన్నారు. కర్గేను అరెస్ట్ చేయాలి భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ని తీవ్రవాదిగా పోల్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కరిగాను భారత ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేయాలని విల్సన్.డిమాండ్ చేశారు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, అంచు పాకు కమల , బీజేపి రాష్ట్ర నాయకుడు బ్రహ్మానందం.. కావలి పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ , పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్ యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మేదరమెట్ల మణిదీప్ ప్రధాన కార్యదర్శి దేవాండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఆర్డీవో కలిసిన ప్రముఖ న్యాయవాది సాయిప్రసాద్



**కావలి విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** కావలి ఆర్. డి. ఓ ను కలసిన న్యాయవాది మరియు డివియంసి సభ్యులు ఐ. సాయి ప్రసాద్ మంగళ వారంనాడు క్రొత్త గా వచ్చిన ఆర్. డి. ఓ. కె. ఎలీషా ని మర్యాద పూర్వకంగా కలిసిన కావలి పట్టణ న్యాయవాది ఇసకల సాయి ప్రసాద్.. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ రాబోయే ఎండ తీవ్రత ద్రుష్ట్య విరివిగా నీటి చలివేంద్రాలను ఏర్పాటు చేసి కావలి మరియు చుట్టు ప్రక్కల గ్రామాలనుంచి వచ్చే పేద ప్రజల దాహార్తిని తీర్చాలని ఆర్ డి ఓ గారిని కోరినారు. సాయి ప్రసాద్ తో పాటు మరో న్యాయవాది ఆర్. సాయి క్రిష్ణ, బి సి భవన్ సభ్యులు వర ప్రసాద్, ప్రభాకర్ కూడా ఆర్. డి. ఓ గారిని కలిసారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కోసం ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు..



**దగదర్తి: విజ్ఞాన్ దినపత్రిక న్యూస్** కావలి జనసేన పార్టీ నాయకులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ దగదర్తి మండలం, ఉలవపాల జాతీయ రహదారి వద్ద ఉన్న శ్రీ దక్షిణాభిముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు 101 టెంకాయలు కొట్టి, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అలహరి సుధాకర్ తో పాటు,నెల్లూరు జనసేన పార్టీ నాయకులు ఆశిక్ అలికన్, కృష్ణ పెన్నా రీజనల్ కోఆర్డినేటర్ నాగరత్నం యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలా శ్రీనాథ్,అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఇటీవల ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ముక్కుకు సర్జరీ జరగడంతో ఆయన ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు అని ఆయన త్వరగా కోలుకుని, తిరిగి ప్రజల్లోకి వచ్చి తన సేవలని కొనసాగించాలని మేము మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.రాష్ట్రంలో ప్రజల కోసం ఆయన చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆయన పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులు..!

**- స్పష్టం చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**



**నెల్లూరు... ఏప్రియల్..21/(విజ్ఞాన్ ప్రతినిధి ).** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి పాలన ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులుగా మిగిలిపోయిందని, హామీలు అమలు చేయకుండా రెండేళ్లుగా చుక్కలు చూపించడమే కాకుండా వాటి గురించి ప్రశ్నిస్తున్న వారిని కేసులతో చంద్రబాబు వేధిస్తున్నాడని వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేసిన కాకర్ల వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని చెప్పారు. ఉద్యోగులంతా ఆయనకు అండగా నిలబడి ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. లేదంటే రాబోయే వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ఇవే విధానాలు కొనసాగితే చాలామంది నష్టపోతారని హెచ్చరించారు. ఉద్యోగులను రాజకీయ అవసరాలకు వాడుకున్న చరిత్ర చంద్రబాబుదేనని, బీజేపీకి అనుకూలంగా చేసిన నవ నిర్మాణ దీక్షలకు, వ్యతిరేకంగా చేసిన ధర్మ పోరాట దీక్షలకు ఉద్యోగులను పక్కనే పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. ఉన్నత స్థాయి పోలీస్ ఉద్యోగులు సహా వేలమందిని చంద్రబాబు వేధిస్తున్నాడని మండిపడ్డారు. చంద్రబాబు సీఎం అయ్యాక కనీసం ఒక్క కొత్త ఉద్యోగం ఇవ్వకపోగా 22 నెలల్లోనే 1.72 లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాడని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వివరించారు.

## మాలేపాటి స్వగృహానికి విచ్చేసిన బి.ఎం.ఆర్



**దగదర్తి : విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్** రాజ్యసభ సభ్యులు శ్రీ బీద మస్తాన్ రావు యాదవ్ దగదర్తిలోని మాలేపాటి స్వగృహానికి విచ్చేశారు. దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు తో పలు రాజకీయ విషయాలపై చర్చించడం జరిగింది. బి.ఎం.ఆర్ రాకతో దగదర్తి మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ మాలేపాటి ఇంటి వద్దకు చేరుకొని కోలాహల వాతావరణాన్ని ఏర్పరిచారు

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో కాలువలు అభివృద్ధి..

**-బ్రాహ్మణక్రాక మేజర్ అభివృద్ధి పనులను ప్రారంభించిన -సోమశిల ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి...**



ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో జలదంకి మండలంలోని సోమశిల ఆయకట్టు పరిధిలోని రైతన్నలకు సాగునీరు అందించేందుకు కాలువల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని సోమశిల ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి తెలిపారు.. మంగళవారం జలదంకి మండలంలోని అన్నవరం గ్రామం వద్ద బ్రాహ్మణక్రాక మేజర్ జీరో పాయింట్ వద్ద కాలువ అభివృద్ధి పనులను సోమశిల ఏఈ నాగార్జున రెడ్డి, చిన్న క్రాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి, గౌరవరం మేజర్ 2 ఉపాధ్యక్షులు వింతా సుబ్బారెడ్డి లతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి మేజర్ కాలువ పనులు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో అన్నవరం మర్రిమాను చెరువు అధ్యక్షులు ఇనుకుల్ల శివ కోటయ్య, పులుగుంట మహేంద్ర రెడ్డి, బ్రాహ్మణక్రాక మేజర్ టి సి నెంబర్ కుంకు ప్రకాష్ (చిన్న) జలదంకి పెద్ద చెరువు టిసి నెంబర్ మారుబోయిన నారాయణ యాదవ్, పూనూరు గోపాల కృష్ణా రెడ్డి, అన్నవరం గ్రామ కమిటీ అధ్యక్షులు వింతా చైతన్య కుమార్ రెడ్డి, వంటేరు చెన్నారెడ్డి రైతులు పాల్గొన్నారు...

## వీరంపల్లి మోడల్ స్కూల్ లో ఘనంగా వార్షికోత్సవం

**-విద్యార్థులకు బహుమతులు అందించిన హెచ్ఎం కరుణాకర్**




మనుబోలు మండలం వీరంపల్లి మెయిన్ మోడల్ స్కూల్ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా సరస్వతి పూజ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో చేశారు. ఈ సందర్భంగా వార్షికోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిరమన కరుణాకర్ బహుమతులు అందజేశారు. మోడల్ స్కూల్ వార్షికోత్సవం, సరస్వతి పూజ, బహుమతి ప్రధానోత్సవం వంటి కార్యక్రమాలకు పాఠశాల హెచ్ఎం చిరమన కరుణాకరు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రాధా, సీతారాములు, మస్తాన్, గౌతమి, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా వీరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, లక్ష్మీ కాంతారావు, ఉపాధ్యాయులు ఎస్బి దాస్, సోమ పద్మరత్నం, పద్మావతి, శైలజ, మృదుల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ మాట్లాడుతూ ఓర్చుకోవాలి, నేర్చుకోవాలి, గెలుచు కోవాలని విద్యార్థు లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో తల్లి లాంటి శిక్షణ, తండ్రి లాంటి రక్షణ ఉంటుందని, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఆరోగ్యకరమైన భోజన సదుపాయాలు కల్పించి ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని హెచ్ఎం కరుణాకర్ చెప్పారు. విద్యార్థుల్ని పాఠశాలలోనే తల్లిదండ్రులు చేర్పించాలని హెచ్ఎం కరుణాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మనుబోలు ఎంఈఓ-1 నరేష్ కుమార్, ఎంఈఓ -2 రమేష్ అక్కంపేట క్లస్టర్ హెచ్ఎం పెంచలయ్య తదితరులు విద్యార్థిని విద్యార్థులకు విలువైన విద్యా ప్రమాణా లతో కూడిన సూచనలను అందించారు. అదేవిధంగా సిఆర్పి చెంచు రామయ్య ఉపాధ్యాయులకు చక్కగా సహకరిస్తున్నారని పిఎస్ హెచ్ఎం కరుణాకర్ ప్రశంసించారు.

## జె.ఇ.ఇ. మెయిన్స్ (2026) ఆల్ ఇండియా ర్యాంకులతో మెరిసిన ఓవెల్ జూనియర్ కాలేజ్ - ప్రతిభకు నిలువెత్తు నిదర్శనం





నెల్లూరు మాగుంట లే అవుట్ ప్రాంతంలోని వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి అత్యున్నత పోటీ పరీక్షలైన జె.ఇ.ఇ. మెయిన్స్ 2026 పరీక్షలో అగ్రర్యాంకుల విజృంభణలతో అద్భుత ఫలితాలను సాధించారు అని ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ మరియు డైరెక్టర్ రంగిశెట్టి వేణు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కె.జోయల్ సుభాష్ ఆలిండియా 316వ ర్యాంకు కె.వి.యన్. సిద్ధార్థ 364వ ర్యాంకు ఎన్. ధనుంజయ్ రెడ్డి 1081వ ర్యాంకు, వై.సాయి సాత్విక్ 1916వ ర్యాంకు పి. కృష్ణపూజిత్ 2236వ ర్యాంకు, వి. ధనుష్ 2283వ ర్యాంకు, పి.ఆదిత్యనాయక్ 2677వ ర్యాంకు, జి.ఓమ్ ప్రకాశ్ రెడ్డి 3265వ ర్యాంకు, టి. సబితషరణ్ ఎంజల్ 4573వ ర్యాంకు, వి.సాయి శంకరానంద్ 5600, బి.మహంత్ రెడ్డి 5728, సిహెచ్. రిషిక్ 5880, కె.యల్.సాయి గౌతమ్ 6075, సి. హెచ్. జ్ఞకు అనిర్విన్య వర్ధన్ రెడ్డి 6735, ఆర్. తేజిత 6824, టి. దేవిప్రియ 7138, యన్. స్ఫూర్తిక 9015, యం.మహీన్ 9016సాధించారన్నారు. అలాగే10 వేలులోపు 18. మంది ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి విజయానికి కొత్త నిర్వచనం ఇచ్చారు అని ఆయన తెలిపారు. అలాగే జాతీయ స్థాయి మెయిన్స్ 2026 ఫలితాలలో ఓవెల్ జూనియర్ కళాశాల సరికొత్త రికార్డు నెలకొల్పిందని ఆయన హర్షం వ్యక్తం చేసారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన జె.ఇ.ఇ. మెయిన్ 2026 ఫలితాలలో ఓవెల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు అని ఆయన తెలియజేశారు. ఈ సంవత్సరం జరిగిన తీవ్రమైన పోటీలో మా కాలేజ్ నుండి ఎన్.ఐ.టి. యూనివర్సిటీలకు 20 మంది విద్యార్థులు అర్హత. సాధించారన్నారు. జె.ఇ.ఇ. అడ్వాన్స్ పరీక్షలకు 45 మంది అర్హత సాధించారన్నారు. ఆల్ ఇండియా 500 లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 2, 2000 లోపు 4 గురు, 5000 లోపు 10 మంది, 10000 లోపు 18 మంది, 18000 లోపు 22 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు. సామాన్యులను ఆసామాన్యులుగా మార్చే శక్తి చదువు- చదువుకి గ్యారంటీ "ఓవెల్" అని మరోసారి నిరూపించారని ఆయన తెలియజేశారు.నిరంతర పరిశోధన ఆధారిత ప్రోగ్రామ్, కచ్చితమైన మైక్రో షెడ్యూల్స్, నిరంతర ఇంటర్నల్ పరీక్షలు, ఆన్ లైన్ యాప్, ఏ.ఐ. టెక్నాలజీ, ఎర్రర్ అనాలసిస్ సిస్టం దేశంలోనే అత్యుత్తమ ఫ్యాకల్టీచే శిక్షణ ఈ విజయాలకి కారణం. వ్యక్తిగత విశ్లేషణను అందించి విజేతలుగా తీర్చిదిద్దామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల సి.ఇ.ఓ ఆర్ ప్రమీల , జి.ఎమ్.మహదేవ్ , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలు , డి.జి. ఎమ్స్, హెచ్. డి సుధీర్ బాబు , రాము , రఘురామ్ , ఎ.జి.మ్ అఖిల్ , ఎక్సిక్యూటివ్ ఇన్చార్జ్ ఎ.ఎమ్. విద్య కళ్ళాల అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.